# వేసెక్టమీ అవగాహన శస్త్రచికిత్సల పక్షోత్సవాలు ప్రారంభం

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్. అనిత


**మంచిర్యాల:** తెలంగాణ వైద్యఆరోగ్య శాఖ సూచనల మేరకు మంచిర్యాల జిల్లాలో వ్యాసక్తి అవగాహన–శస్త్రచికిత్సల పక్షోత్సవాలు ప్రారంభమయ్యాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ ఎస్. అనిత అవగాహన పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు... డిసెంబర్ 4 వరకు వ్యాసక్తిపై అవగాహన కార్యక్రమాలు, శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కుటుంబ నిర్మాణంలో పురుషుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. కోత–కుట్టు లేని వ్యాసక్తి (NSV) విధానం సురక్షితం, సులభమని అన్నారు. ఐదు నిమిషాల్లో పూర్తయ్యే ఈ శస్త్రచికిత్స ఆరోగ్యంపై, దాంపత్య జీవితంపై ఎలాంటి ప్రభావం చూపదని వివరించారు. అపోహలు విడిచిపెట్టి అర్హులైన దంపతుల్లో పురుషులు ముందుకు రావాలని సూచించారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంతారావు, బుక్క వెంకటేశ్వర్, జిల్లా మాస్ మీడియా అధికారి పద్మ, డిపిహెచ్ఎన్ దామోదర్, రాజేశ్వర్, సుమన్, వసుమతి, సురేందర్, ప్రవళిక, భాగ్య, హెచ్ఐవి–ఎయిడ్స్ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఎస్ఈగా రాజన్న బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల:** టీజీఎన్పీడీసీఎల్ జిల్లా ఎస్ఈగా నియమితులైన బి. రాజన్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవనం సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలసి మర్యాదపూర్వకంగా మొక్కను అందజేశారు. జిల్లా విద్యుత్ పరిపాలనను మరింత పారదర్శకంగా, ప్రజాభిముఖంగా నిర్వహించే దిశగా కృషి చేస్తానని రాజన్న పేర్కొన్నారు.

# మహిళల ఉన్నతి – సమాజ ప్రగతి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల:** మహిళలు ఆర్థికంగా బలపడితే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని మహిళలకు చెక్కులను అందజేశారు. ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం, కోళ్లు–డెయిరీ–క్యాంటీన్ వంటి వ్యాపారాలకు మద్దతు అందిస్తుందని చెప్పారు. మంచిర్యాల నియోజకవర్గంలోని 1,618 సంఘాలకు ₹1.43 కోట్లు పంపిణీ చేశారు.

**వడ్డీ లేని రుణాలతో మహిళలు అభివృద్ధి చెందాలి:**
**మన్చిర్యాల ఆర్డీఓ శ్రీనివాస్‌రావు – జైపూర్ కార్యక్రమం**

జైపూర్ మండల రైతు వేదికలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు మహిళలు ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం వ్యాపార రంగంలో ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. తహసిల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


**మహిళల సాధికారత ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**
**బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్**

బెల్లంపల్లి మండలం కన్నాల రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక – ఆరోగ్య బలానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, ఉచిత ప్రయాణం వంటి అనేక పథకాలతో పాటు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపారాల్లో మహిళలను ముందుకు తీసుకు వస్తున్నట్లు తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మహిళల్ని "కోటీశ్వరులుగా చేయాలనే" లక్ష్యంతో ప్రభుత్వం రుణాలు అందిస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 2,671 సంఘాలకు ₹2.31 కోట్లు పంపిణీ చేశారు. మొత్తం మూడు కార్యక్రమాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుక్క అడ్డు వచ్చి బైక్ రైడర్‌కు గాయాలు




**మానకొండూరు:** మానకొండూరు మండలం చెంజర్ల బ్రిడ్జి దగ్గర రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ (40) గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే... అబ్దుల్ మోటార్ సైకిల్‌పై కొనరావుపేట మండలం నాగారం వెళ్లి తిరిగి వస్తుండగా చెంజర్ల బ్రిడ్జి వద్ద అకస్మాత్తుగా కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపు తప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో అబ్దుల్ తలకు, గదవకు బలమైన గాయాలు అయ్యాయి. సంఘటనను గమనించిన స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్‌రెడ్డి, పైలట్ ఎం. గోపికృష్ణ క్షతగాత్రునికి ప్రథమ చికిత్స అందించి, అంబులెన్స్‌లో కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.





## మోచిగల్లిలో అయ్యప్ప స్వాములకు..

# మహా అన్నదానం!



**ఈకాలం ఆదిలాబాద్ టౌన్:** ఆదిలాబాద్ పట్టణానికి చెందిన బీజేపీ యువ నాయకులు భూపతి వెంకటేష్ జన్మదినం సందర్భంగా స్థానిక మోచిగల్లిలో అయ్యప్ప స్వామి దీక్షధరులకు మహా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా అయ్యప్ప స్వామిని ప్రత్యేక పూజలతో కొలిచారు. గురుస్వాములు, వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేపట్టడంతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. హరిహర సుతుడి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. అనంతరం అయ్యప్ప దీక్షా దారులకు మహా అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. తన పుట్టినరోజున ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని భూపతి వెంకటేష్ తెలిపారు. అయ్యప్ప స్వామి కృప కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు.



# ఆలయ దర్శనాల్లో.. "బోరంచు" బిజీబిజీ!

**ఈకాలం ఆదిలాబాద్ టౌన్:** కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సమేతంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, గుడెంగుట్ట శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ దర్శనాలు చేసుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని దేవదేవుళ్ళను ప్రార్థించినట్లు శ్రీకాంత్ రెడ్డి గారు తెలిపారు.



## ధనోర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న

# డిసిసిబి చైర్మన్ అడ్డి భోజా రెడ్డి



భీంపూర్ మండలం ధనోరా గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి ఈ కార్యక్రమానికి మంగళవారం డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. - ఈకాలం భీంపూర్


# మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ




**బెజ్జంకి:** మానకొండూర్ నియోజకవర్గంలో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణ చెక్కుల పంపిణీ మంగళవారం చేశారు. ఇందులో భాగంగా బెజ్జంకి మండలంలోని 681 మహిళా సంఘాలకు మొత్తం రూ.72 లక్షల చెక్కులను ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ అందజేశారు.కార్యక్రమంలో ఏపీఎం పరశురాములు, మండల సమాఖ్య అధ్యక్షురాలు రేవోజు శైలజ, అలాగే వీవో అధ్యక్షులు స్వరూప, శోభ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసక్తి పక్షోత్సవాలు మొదలు

**అవగాహన పోస్టర్ల విడుదల..**



**మంచిర్యాల:** తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లాలో వ్యాసక్తి అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ నెల 21 నుంచి డిసెంబర్ 4 వరకు వ్యాసక్తిపై అవగాహన కార్యక్రమాలు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆరోగ్యకరమైన, సంతోషకరమైన కుటుంబ నిర్మాణంలో పురుషుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. కోత–కుట్టు లేని వ్యాసక్తి (ఎన్ఎస్వి) కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చాలా సులభం, సురక్షితం అని తెలిపారు. కేవలం ఐదు నిమిషాల్లో పూర్తయ్యే ఈ ఆపరేషన్ వలన శరీర పట్టుత్వానికి, దాంపత్య జీవితానికి ఎలాంటి ఆటంకం రాదని స్పష్టం చేశారు. అపోహలు విడిచిపెట్టి అర్హులైన దంపతుల్లో పురుషులు ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంతారావు, బుక్క వెంకటేశ్వర్, జిల్లా మాస్ మీడియా అధికారి పద్మ, డిపిహెచ్ఎన్ దామోదర్, రాజేశ్వర్, సుమన్, వసుమతి, సురేందర్, ప్రవళిక, భాగ్య, హెచ్ఐవి–ఎయిడ్స్ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

